బస్సు సౌకర్యం కల్పించండి

అసిస్టెంట్ మేనేజర్ అంజమ్మకు
వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్

కందుకూరు, నవంబర్, 14 : మండల పరిధిలోని బాచుపల్లి గ్రామానికి సరైన సమయంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ కోరారు. మహేశ్వరం ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజరు అంజమ్మకు గ్రామస్తులతో కలిసి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామానికి నడిపిస్తున్న బస్సును మురళీనగర్ గ్రామం వరకు పొడగించడంతో ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు వెళ్లే విద్యార్థులతో పాటు ప్రయాణికులు, వ్యాపారస్తులు, ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్సును మురళీనగర్ గ్రామం వరకు పొడగించకుండా, స్వయంగా తమ గ్రామం నుంచి ఉదయం 9 గంటలకు, సాయంత్రం 4 గంటలకు, నడిపించాలని కోరారు. ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజరు అంజమ్మ స్పందించి గ్రామస్తులకు, విద్యార్థులకు అనుకూలంగా ఉండే సమయంలో నడిస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్యరెడ్డి, తమస్‌రెడ్డి, ప్రభు, శ్రీశైలం, పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాలకు అడ్డుకట్ట

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏసీపీ కృష్ణయ్య

మన్సూరాబాద్, నవంబర్ 14: అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు సీసీటీవీ కెమెరాలు ఎంతోగానో ఉపయోగపడుతాయని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య తెలిపారు. నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ తన సొంత డబ్బులతో రాజీవ్‌గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను కార్పొరేటర్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ కృష్ణయ్య మాట్లాడుతూ నేరాలను అదుపు చేయడంతో పాటు ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు బాధ్యులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు పోలీసులకు సహకరిస్తాయన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఏసీపీ కృష్ణయ్య, కార్పొరేటర్ చింతల అరుణ కార్యక్రమంలో పాల్గొని మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రమశిక్షణతో ముందుకు సాగుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ సీఐ వినోద్‌కుమార్, ఎస్ఐ ప్రసాద్, చింతల సురేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

నాగలింగేశ్వర స్వామి ఆలయ ముఖద్వారం ప్రారంభ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చంపాపేట, నవంబర్ 14: ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన పెంపొందితే దురాలోచనలు దరి చేరవని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్ ఓల్డ్ విలేజీలోని శ్రీ భవానీ సమేత, నామేత నాగలింగేశ్వర స్వామివారి ఆలయ నిర్వాహకులు చేపట్టిన ఆలయ ముఖద్వార నిర్మాణానికి చేపట్టిన శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన కలిగిఉన్నవారు ఎంతో మనశ్శాంతితో ఉంటారని అన్నారు. అంతే కాకుండా వారికి ఎటువంటి దురాలోచనలు కలుగవని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు లక్ష్మయ్య, వసంత్, పురుషోత్తం, నవీన్, బాలు, విజయ్, ప్రవీణ్, మహేశ్వర్, బీఆర్ఎస్ సీనియర్ నేత గోగి రెడ్డి అంజిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అందెపాక ఉమామహేశ్వర్, మాజీ అధ్యక్షుడు చీర శ్రీనివాస్, ఆలయ మాజీ ధర్మకర్త చేగోని మల్లేశ్‌గౌడ్, నాయకులు గౌరిదేవి రాజు, చందు యాదవ్, బొంబాయి(యాదయ్య), మాజీ ఏరియ కమిటీ సభ్యుడు జగదీశ్ గౌడ్, కొండ యాదగిరి, కుందెళ్ల మహేశ్, శివగౌడ్ పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రికను అందజేస్తున్న
కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ ఈవో లావణ్య

కార్తీక మాసం వేడుకలకు ఆహ్వానం..

చంపాపేట: చంపాపేట, డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో కార్తీక మాసం ఆరంభం నుంచి ఎంతో భక్తి శ్రద్ధలతో కార్తీక మాసం వేడుకలను నిర్వహిస్తున్నామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి లావణ్య అన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం వేడుకలను మరింత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ వేడుకల్లో పాల్గొనాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని కోరుతూ గురువారం ఆహ్వాన పత్రికను అందజేశామని లావణ్య తెలిపారు. ఆలయ మాజీ ధర్మకర్త ఛాతిరి మధుసాగర్, ఆలయ పండితులు చంద్రకాంత్ శర్మ, ముత్యాల శర్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

బడంగ్‌పేట,నవంబర్14: నాదర్‌గుల్ రోడ్డు సమస్యను పరిష్కరించాలని నాదర్‌గుల్ వాసులు పాల్వాయి లక్ష్మణ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ పుల్లారెడ్డి, ప్రతాప్ రెడ్డి, తిరుపతి, గిరి, రామకృష్ణారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, శ్రీశైలం యాదవ్, తోట యాదిరెడ్డి తదితరులు గురువారం బడంగ్‌పేట మున్సిపల్ కమిషనర్ సరస్వతికి వినతి పత్రం అందజేశారు. నాదర్‌గుల్‌లోని ప్రధాన రహదారి అధ్వానంగా ఉందని అన్నారు. నాదర్‌గుల్ బస్టాండ్ నుంచి గ్రీన్ హోమ్స్ కమాన్ వరకు రోడ్డు అస్తవ్యస్తంగా ఉందన్నారు. కొన్ని చోట్ల రోడ్డును తవ్వి వదిలేశారన్నారు. మట్టి దిబ్బలు రోడ్డుపక్కన వేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వారు కమిషనర్‌కు వివరించారు. సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చిన్నట్లు వారు తెలిపారు.



మున్సిపల్ కమిషనర్ సరస్వతికి
వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

పవనగిరికాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

దశల వారీగా అభివృద్ధి పనులు

మన్సూరాబాద్, నవంబర్ 14: శివారు కాలనీల్లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు పూర్తిస్తాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి టీ నగర్ నుంచి కేవీఎన్ రెడ్డి కాలనీ, ఎల్లారెడ్డి కాలనీ, పవనగిరికాలనీ, ఎల్లారెడ్డికాలనీ ఫేజ్-2లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తానన్నారు. సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు ప్రమోద్‌రెడ్డి, సతీశ్‌కుమార్, శ్రావణ్‌రెడ్డి, శ్రీనివాస్, గోవింద్‌రెడ్డి, కొలను రాజేందర్, దాసుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీల సేవలు ప్రశంసనీయం

సమావేశంలో పాల్గొన్న ఓంశాంతి రిట్రీట్ సెంటర్ (ఢిల్లీ) డైరెక్టర్ ఆశాదీదీ, కులదీప్ దీదీ, ఎమ్మెల్యే నారాయణరెడ్డి

సైదాబాద్, నబంబర్ 14 : సమాజంలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల విస్తరణకు బ్రహ్మకుమారీ సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మలక్‌పేటలోని బ్రహ్మకుమారీస్ ఇంద్రప్రస్థ విస్తరణ భవన ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మలక్‌పేట ఆఫీసర్స్ మెస్ ఫంక్షన్ ప్లాజాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మట్లాడుతూ బ్రహ్మకుమారీ సంస్థతో ఉన్న అనుబంధంతో కారణంగా అనేక ఏళ్లుగా వారి సేవలను ప్రత్యేక్షంగా చూడటం జరుగుతుందని, భగవంతుడి సేవలో నిమగ్నమయ్యారని ఆయన అన్నారు. మలక్‌పేట బ్రహ్మకుమారీ సెంటర్ ఇన్‌చార్జి డాక్టర్ బి.కే. ఉమారాణి మాట్లాడుతూ ఆశాదీదీజీ గత 65 ఏళ్లుగా భగవంతుడి సేవకు పనిచేస్తున్నారని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక సదస్సులు, సభ, ఆధ్యాత్మిక సమావేశాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. రిటైర్డు జస్టిస్ వి. ఈశ్వరయ్య, ఓంశాంతి రిట్రీట్ సెంటర్ (ఢిల్లీ) డైరెక్టర్ బీ.కే. ఆశాదీదీ, హైదరాబాద్ శాంతి సరోవర్ ఇన్‌చార్జి బీ.కే. కులదీప్ దీదీ, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. మలక్‌పేట బ్రహ్మకుమారీ సెంటర్ ఇన్‌చార్జి డాక్టర్ బి.కే. ఉమారాణి, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లా నుంచి వచ్చిన బ్రహ్మకుమారీ సెంటర్ల ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

వసతుల కల్పనకు కృషి

సైదాబాద్, నబంబర్ 14 : కష్టపడి పని చేసే వారికి పార్టీలో తప్పుకుండా గుర్తింపు ఉంటుందని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనకాల శివాజీ అన్నారు. గురువారం సైదాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా మార్కెట్ కమిటీలో పని చేస్తానని, రైతులకు గిట్టుబాటు ధరలు ఉండేలా కృషి చేస్తానన్నారు. మార్కెట్‌లో రైతులకు మెరుగైన వసతులను కల్పించటానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.

మంచి పనులు చేసేందుకు ముందుకురావాలి

సేవా రంగ ప్రముఖులను సత్కరిస్తున్న మిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ

రవీంద్రభారతి, నవంబర్ 14: ఎదుటి వారిని ఇబ్బంది పెట్టకుండా ఉండటమే దయార్థ హృదయమని, రియల్ కైండ్‌నెస్ అని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో 'వరల్డ్ కైండ్‌నెస్ డే'ను ఘనంగా నిర్వహించారు. బుర్రా వెంకటేశం, జేడీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అన్ని సంస్థలు, వ్యక్తులు సమాజ హితం కోసం పని చేయాలన్నారు. కార్యక్రమంలో జేపీసీ అల్యూమినీ క్లబ్ చైర్మన్ జీవీఎన్ రాజు, జోనల్ కార్యదర్శి గుప్తా జోన్ వైస్ చైర్మన్ రేణుక అగర్వాల్, శంకర్, రేవతిపుట్ట, చందన పాల్గొన్నారు. 50 సంవత్సరాలుగా సేవా రంగంలో పాల్గొన్న డా.ప్రకాశ్‌రావు, భవాని, విశ్వేశ్వర శాస్త్రి, దొరరాజును ఈ సందర్భంగా సన్మానించారు.

నేటి నుంచి జమాతే ఇస్లామి హింద్ సమావేశం

మాట్లాడుతున్న అబ్దుల్ జబ్బార్ సిద్ధిఖీ

బడంగ్‌పేట, నవంబర్14: మహేశ్వరం నియోక వర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పహాడీషరీఫ్ లో గల వాదియే ఉదా గ్రౌండ్‌లో ఈనెల 15 నుంచి 17 వరకు మూడు రోజుల పాటు జమాతే ఇస్లామి హింద్ జాతీయ సభ్యుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జమాతే ఇస్లామి హింద్ సమావేశాల చీఫ్ ఆర్గ నైజర్ అబ్దుల్ జబ్బార్ సిద్ధిఖీ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి తెలంగాణ, ఏపీ, కర్ణాటకతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 15వేల మందికి పైగా సభ్యులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. జమాతే ఇస్లామి హింద్ అనేది పాన్ ఇండియా సంస్థ అన్నారు. దేశ అభివృద్ధికి న్యాయం, సమానత్వ సాధన కోసం దైవోపదేశాలు చేయడం జరుగుతుందన్నారు. 75 సంవత్సరాలుగా జమాతే ఇస్లామి హింద్ పోరాడుతుందన్నారు. జమాత్ స్థాపించిన ప్పటి నుంచి జమాత్ సభ్యులు శిక్షణ కోసం ఎప్పటికప్పుడు వివిధ స్థాయిలలో సమావేశాలు నిర్వహిస్తుందన్నారు. నేషనల్ ప్రెసిడెంట్ సయ్యద్ సాదుతుల్లా హుస్సేని అధ్యక్షతలో సమావేశం నిర్వహిస్తారన్నారు. సంస్థ సాధించిన విజయాలపై ప్రదర్శనలు ఉంటాయన్నారు. శనివారం సాయంత్రం 6.30 గంటలకు సామాన్య ప్రజల కు సమయం ఇవ్వనున్నట్లు తెలిపారు.

సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్

కందుకూరు, నవంబర్ 14 : సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. డైరెక్టర్ల సహకారంతో ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. సహకార వారోత్సవాల్లో సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో గురువారం సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు స్వల్ప, దీర్ఘకాలిక, రుణాలతో పాటు కొనుగోలు కేంద్రం ఏర్పాటు, మందులు, విత్తనాలను అందజేస్తున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమానికి సంఘం పనిచేస్తుందన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ పొట్టి ఆనంద్, వైస్ చైర్మన్ గోపీరెడ్డి విజేందర్‌రెడ్డి, డైరెక్టర్లు, సురుసాని శేఖర్‌రెడ్డి, నర్ల నర్సింహా, సత్తినేని వెంకట్రాంరెడ్డి, సాది పాండురంగారెడ్డి, చంద్రునాయక్, సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి, సిబ్బంది కాల మహేశ్, శంకరి పర్వతాలు, మంచాల రాఖేశ్, మేక కీర్తిని, రైతులు రవీందర్‌రెడ్డి, వేముల శివారెడ్డి, గంగుల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

వనస్థలిపురం, నవంబర్ 14 : కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండలం మంతర్యా తండాకు చెందిన రమావత్ గోపీనాయక్, ఉమాదేవి(26) దంపతులు. బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి ఇంజాపూర్‌లో నివాసముంటున్నారు. కాగా తరచుగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ చేశారు. కానీ గొడవలు తగ్గలేదు. కాగా గురువారం ఉదయం పెద్దమనుషులు పంచాయితీ చేసి ఇద్దరికి సర్ది చెప్పారు. ఆ తర్వాత అరగంటలోనే ఇంట్లోకి వెళ్లిన ఉమాదేవి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఆమె బంధువులు భర్త, అత్తమామలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి వేధింపుల కారణంగానే ఉమాదేవి మృతి చెందిందని ఆందోళనకు దిగారు. పోలీసులు వారికి సర్దిచెప్పి పంపించారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేటి బాలలే రేపటి నవ భారత నిర్మాతలు

సుభాశ్ చంద్రబోస్ నగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో
బాలల దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మీర్‌పేటలో బాలల దినోత్సవంలో విద్యార్థులకు
ఆట వస్తువులను అందజేస్తున్న కార్పొరేటర్ అక్కి మాధవి

బడంగ్‌పేట, నవంబర్14: మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. సుభాశ్ చంద్రబోస్ నగర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల, అంగన్ వాడీ కేంద్రంలో హెచ్ఎం క్రిష్ణవేణి, అంగన్ వాడీ టీచర్ యశోద ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేసి విద్యా ర్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. మీర్‌పేట ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు వర్షిణి, మణి తదితరులు ఉన్నారు.

మన్సూరాబాద్: నాగోల్, జైపురికాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం చిల్డ్రన్స్ డేను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయురాలిగా ప్రియాంక, విద్యాధికారిగా ఉదయ్‌కుమార్, ఉపాధ్యాయులుగా జైకుమార్, మాన్వితా, శివాణి, రాక్వీన్, ఆఫీయా, ఆనం ఆదిత్య, బాగేశ్, ఉదయ్, శివకుమార్ తదితరులు వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బత్తుల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను చక్కగా నిర్వర్తించి బోధన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతరెడ్డి, మేరీ బ్యూల, వాణి, రమాదేవి, నాగమణి, సుధారాణి, అంగన్‌వాడీ టీచర్ లలిత పాల్గొన్నారు.

సైదాబాద్: జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని గురువారం కేంబ్రిడ్జి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెహ్రూకు చిన్నారులంటే ప్రత్యేక ప్రీతి ఉండేదని, చిన్నారుల కోసం నెహ్రూ చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. చిన్నారులకు నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వనస్థలిపురం: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్బీనగర్ అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అక్షర విద్యా సంస్థల సీఈవో మదన్‌మోహన్‌రావు మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి నవభారత నిర్మాతలన్నారు.ప్రిన్సిపాల్ రమణి వారణాసి, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

ఆర్కేపురం: నేటి బాలలే రేపటి నవ భారత నిర్మాతలని నాయకుడు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ బాలల దినోత్సవం సందర్భంగా ఆర్కేపురం డివిజన్ శ్రీ రామకృష్ణపురంలోని ఎస్ఎస్ఎస్ స్కై స్పెషలల్ స్కూల్ (మానసిక అంగవైకల్యం విద్యార్థుల పాఠశాల)లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తు కోసం మనమంతా కలిసి పనిచేద్దామని, బాలల శ్రేయస్సే లక్ష్యంగా తెలంగాణని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుదామని తెలిపారు.

జైపురికాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

డయాబెటిస్‌పై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి

ఆర్కేపురం, నవంబర్ 14 : మధుమేహంపైపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి అన్నారు. గురువారం అల్కాపురిలోని రైట్ నక్షత్ర హాస్పిటల్‌లో వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా డయాబెటిస్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రోజువారి వ్యాయామం ఆరోగ్యకరమైన జీవన శైలి పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో రాచకొండ కమిషనరేట్ క్యాంప్ ఆఫీస్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఉషారాణి, రైట్ నక్షత్ర హాస్పిటల్ వైద్యులు డా.శివరామకృష్ణ, ఉజ్వల్, వంశీ చంద్రరాజు, శిరీష, నవ్య, సాయినాథ్, బాషా, మహబూబ్, చంద్రప్రకాశ్, రాజ్‌కుమార్, దీవెన, జాన్సీ, పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని తీసుకోవాలి..

మాట్లాడుతున్న డాక్టర్ నాగేందర్‌రెడ్డి

వనస్థలిపురం: మధుమేహంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ నాగేందర్ రెడ్డి అన్నారు. ప్రపంచ మధుమేహ దినాన్ని పురస్కరించుకుని వనస్థలిపురంలో అవగాహన కార్యక్రమం, వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ మధు మేహంపై అవగాహన ఉంటే రాకుండా జాగ్రత్తలు తీసు కోవచ్చన్నారు. పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేదహిత ఫౌండేషన్‌కు విరాళం

సమాజ సేవే లక్ష్యంగా ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ పని చేస్తుందని ఆ ట్రస్ట్ చైర్మన్ రామచంద్ర రావు తెలిపారు. వికారాబాద్ జిల్లా మొమిన్‌పేట్ మండలం కేసారం గ్రామానికి చెందిన వేదహిత ఫౌండేషన్‌కు రూ.10,116లను విరాళంగా అందజేశారు.

-ఆర్కేపురం, నవంబర్ 14

కార్తీకమాస రెడ్డి ఆత్మీయ సమ్మేళనం

మణికొండ, నవంబర్ 14 : మణికొండ మున్సిపాలిటీ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ కార్తీకమాస సమ్మేళనం నిర్వహించారు. అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నార్సింగి కేవీఎంఆర్ ప్రైమ్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమానికి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు హాజరై పరిచయాలు పంచుకున్నారు. రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలను ఆదుకోవడం, విద్యార్థులకు చేయూతనందించడం చేస్తున్నామని అధ్యక్షుడు నరేందర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీపతిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, శరత్‌రెడ్డి, రమణారెడ్డి, బాల్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట రమణా రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, కిషన్‌రెడ్డి, లవన్‌కుమార్ రెడ్డి, సైదిరెడ్డి, శైలజారెడ్డి ప్రియారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థి అదృశ్యం

షన్మీన్(ఫైల్)

మన్సూరాబాద్, నవంబర్ 14: బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నాగోల్, బండ్లగూడకు చెందిన అజీజ్‌మియా కూతురు షేక్ షన్మీన్ బీటెక్ మొదటి సంవత్సరం చదువుతుంది. ఈ నెల 13న ఉదయం కాలేజ్‌కు వెళ్లిన షన్మీన్ ఇంటికి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ కోసం బంధువులు, మిత్రుల ఇండ్లల్లో వెతికినా జాడ తెలియరాలేదు. తన కూతురు అదృశ్యం కావడం వెనుక అస్లాం మిర్జా అనే యువకుడి ప్రమేయం ఉందని షేక్ షన్మీన్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

PUBLIC NOTICE

The members of general public are hereby informed that our client is intending to purchase Plot bearing No. 688 admeasuring 500 sq. yards in Survey No. 234/2, The Indira Gandhi Co-operative Housing Society Limited, situated at